నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్




- చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం
- ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం
- చేర్యాలలోనే హిందీ విశారద పాసైన
- ఇక్కడే హిందీ నేర్చుకుని బాగా మాట్లాడుతున్న

'చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం. ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం. నేను చేర్యాల లోనే హిందీ భాష నేర్చుకున్నా. ఇక్కడ నాకు దోస్తు లున్నరు.. బంధువులున్నరు. ఉద్యమ సమయంలో బచ్చన్నపేటకు వస్తే నీళ్లు లేక ఎండిన చెరువును చూస్తే బాధేసింది. ఇప్పుడు ఇక్కడి చెరువుల్లో నిండుగా నీళ్లు, పచ్చని పంటలను చూస్తే సంతో షంగా ఉంది. మా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు. పొన్నాల లక్ష్మయ్య దీవెన.. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆశీర్వాదం.. ఇంతపెద్ద సభను చూసిన తర్వాత పల్లా గెలుపు ఖాయమైంది.'

– చేర్యాల సభలో సీఎం కేసీఆర్

## చేర్యాలకు వస్తే సొంతూరు వచ్చినట్లుంది

- చేర్యాల, బచ్చన్నపేట, మద్దూరు, లద్నూర్ గ్రామాలతో తనకు అనుబంధం
- ఈ ప్రాంతంలో దోస్తులు, బంధువులు ఉన్నరు
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

# చేర్యాలను డివిజన్ చేస్తం

## గెలిచిన నెలరోజుల్లోనే హామీని నెరవేరుస్తాం


లోపలి పేజీల్లో..


- ఉద్యమ సమయంలో బచ్చన్నపేట చౌరస్తాలో ఏడ్చిన
- బచ్చన్నపేట చెరువులో చారెడు నీళ్లు లేకుండే..
- నేడు చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి
- మన నెత్తి మీదనే మల్లన్నసాగర్ ఉంది..
- రంగనాయకసాగర్ నుంచి ధూళిమిట్టకు నీళ్లొస్తున్నాయి..
- ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో చర్చపెట్టండి
- యాదన్న గౌరవించి సపోర్టు చేసిండు.. యాదన్నకు, పొన్నాలకు ధన్యవాదాలు
- మా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు
- ఇవాళ మనస్సుకు చాలా తృప్తిగా ఉంది..
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

చేర్యాలలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీ ర్వాద సభ' విజయవంతమైంది. కనీవినీ ఎరుగని రీతిలో సభకు జనం పోటెత్తారు. భారీగా వచ్చిన జనాన్ని ఉద్దేశించి సీఎం కేసీఆర్ 42 నిమిషాల పాటు మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పిం చారు. చేర్యాల కాడ ఒక సభ పెడితే సాలు సార్ అని పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి తనను ఇక్కడికి రప్పించారని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత జనం మధ్యన నిలబెట్టి ఈ కళాశాల, ఆ కళాశాల కావాలని అడుగుతున్నాడని చెప్పారు. ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గ సమస్యలు తెలుసుకొని వాటి పరిషార్కానికి తపన పడే ఇట్లాంటి మంచి నాయకుడు ఉండాలె అంటూ పల్లాపై సీఎం ప్రశంసల జల్లు కురిపించారు. రెవెన్యూ డివిజన్ కావాలని మీరంతా కోరుతు న్నారని, దానికోసం రంది పడుతున్నారని తెలిసిందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే నెల రోజుల్లోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని కళాశాలలు కూడా వస్తయ్ అని భరోసా ఇచ్చారు.

*– సిద్దిపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



చేర్యాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేషజనం

## చివరిశ్వాస వరకు ప్రజాసేవ చేస్తా



సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు

- ఓడినా ప్రజల మధ్యే ఉన్నా..
- అధికారంలో లేకపోయినా అభివృద్ధి చేశా..
- సంగారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- గెలిసిన జగ్గారెడ్డి ప్రజల బాగోగులు పట్టించుకోలేదని విమర్శ
- మళ్లీ మోసగించేందుకు వస్తున్నారని ధ్వజం


3


## అందరి సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



మాసాన్‌పల్లిలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళ

- తెలంగాణను నాశనం చేసేందుకే కాంగ్రెస్, బీజేపీ కుట్ర
- వారిని నమ్మి ప్రజలు మోసపోవద్దు


10


- ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- నారాయణఖేడ్ బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి
- కల్హేర్, నిజాంపేట్ మండలాల్లో ఎన్నికల ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు, కార్యకర్తలు